మేలు చేసిన జగనన్నను ఆశీర్వదించండి

- పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

పుట్టపర్తి రూరల్: ప్రతి ఇంటికి మేలు చేసిన జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ప్రజల్ని కోరారు. శుక్రవారం పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామదేవత సత్యమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆయనకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. శివాలయం రోడ్డు పెద్ద బజార్ జెండా వేపమాను వీధి, సాయి నగర్, కుమ్మరి పేట, హనుమాన్ సర్కిల్, సాయి గీత స్కూల్ ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ సారథి జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. సంక్షేమ పథకం అందని ఇల్లే లేదన్నారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా లంచాలకు తావు లేకుండా నేరుగా అన్ని వర్గాల వారు లబ్ధి పొందుతున్నారన్నారు. పథకాలు పొందుతున్న ప్రతి ఒక్కరూ గుర్తించుకొని ఎమ్మెల్యేగా తనను, సీఎంగా జగనన్న ను గెలిపించుకొని మరింత లబ్ధి పొందాలని కోరారు. భగవాన్ శ్రీసత్యసాయి బాబా అవతరించిన పుట్టపర్తిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు.

నియోజకవర్గం సస్యశ్యామలం

జగనన్న కేటాయించిన రూ.864 కోట్లతో 193 చెరువులు కృష్ణా జలాలతో నింపి పుట్టపర్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని దుద్దుకుంట పేర్కొన్నారు. కలలో కూడా ఈ ప్రాంతవాసులు ఊహించని నాలుగు జాతీయ రహదారులు పుట్టపర్తి నియోజకవర్గ మీదుగా సాధించామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన 99 శాతం హామీలను తమ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి సాధించేందుకు మరొక అవకాశం ఇవ్వాలని కోరారు. మండల కన్వీనర్ నరసారెడ్డి, పుడా చైర్మన్ లక్ష్మీనరసమ్మ, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్లు తిప్పన్న, శ్రీలక్ష్మి, మున్సిపల్ విప్ సాయి గీత, జేసీఎస్ కన్వీనర్ సూర్య గౌడ్, వ్యవసాయ సలహా మండలి జిల్లా అధ్యక్షుడు ఆవుటాల రమణారెడ్డి, మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శి సాయిలీలారెడ్డి, జిల్లా కార్యదర్శి కవిత, కౌన్సిలర్లు చెరువు భాస్కర్ రెడ్డి, పరశురాంనాయక్, అబ్బన్నగారి రమణారెడ్డి, నాగభూషణ, నాయకులు బిల్డర్ మల్లి, శంకర, కేశప్ప, లింగాల భాస్కర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, ఋషి కేశవరెడ్డి, పైపల్లి నరసింహులు, శివప్ప, రఘునాథరెడ్డి, గోపాల్ రెడ్డి, నాగిరెడ్డి, కట్ట రామాంజనేయులు, ఓబులేసు, నరసింహులు, తుంగ వెంకటేష్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పుట్టపర్తిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి


పార్టీలో చేరిన వారితో దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

నేటి ప్రచారం ఇలా...

ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం హనుమాన్ సర్కిల్, కుమ్మరిపేట, గోవిందపేట, జెండా వేపమాను, శివాలయం వీధి, సత్యమ్మ టెంపుల్, మున్సిపల్ ఆఫీస్ సర్కిల్, వివేకానందరోడ్డు, స్టేట్ బ్యాంక్ రోడ్డు తదితర ప్రాంతాల్లో దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

గాజుకుంటపల్లిలో టీడీపీకి షాక్

ఓడీచెరువు: గాజుకుంటపల్లిలో టీడీపీకి షాక్ తగిలింది. టీడీపీకి చెందిన పలు కుటుంబాల వారు శుక్రవారం వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి వారికి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి శ్రీసత్యసాయి జిల్లాను సాధించడమేగాక నియోజకవర్గంలో మూడు జాతీయ రహదారులు నిర్మించేలా కృషి చేశారన్నారు. ప్రధానంగా తమ గ్రామం మీదుగా జాతీయ రహదారి వెళ్తుండటంతో తమ భూముల విలువ పెరిగిందన్నారు. ఈ సందర్భంగా దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ కొత్తగా పార్టీలోకి చేరినవారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పార్టీలోకి చేరిన వారిలో శ్రీనివాసులు, రామప్ప, రామక్రిష్ణ, ప్రసాద్, సాయిబాబు, గంగులప్ప, యల్లప్ప, కిష్టప్ప, జయచంద్రారెడ్డి, ఒగ్గేటి శ్రీనివాసులు, మాదిగ వెంకట నారాయణ, ఈదగొట్టు గోపాల్, కె.ఆంజనేయులు, సి.నారాయణ, టి.ఆంజనేయులు, చలపతి, ఆదినారాయణ, రమేష్ తదితరులు చేరారు. మండల కన్వీనర్ రాజు నాయుడు, జెడ్పీటీసీ దామోదర్ రెడ్డి, వైసిపి రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షామీర్ బాషా, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, సర్పంచులు బాబా, జగన్‌మోహన్‌చౌదరి, డీలర్లు బయపరెడ్డి, శివారెడ్డి, ఎస్సీ సెల్ రామాంజనేయులు, మైనార్టీ సెల్ బాబాజాన్, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ధర్మవరం అభివృద్ధికి పాటుపడదాం


ప్రజలకు ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్న కేతిరెడ్డి సుప్రియ

ధర్మవరం: ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని మరోసారి గెలిపించుకుని ధర్మవరం అభివృద్ధికి పాటుపడదామని ఎమ్మెల్యే కేతిరెడ్డి సతీమణి సుప్రియ పేర్కొన్నారు. పట్టణంలోని 13వవార్డులో కౌన్సిలర్ తీర్ధాల స్వర్ణలత, వార్డు ఇన్‌చార్జ్ రమణస్వామితో కలిసి ఆమె శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ధర్మవరంలో అభివృద్ధి చేసిన కేతిరెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, కౌన్సిలర్లు యర్రగుంట్ల భాగ్యలక్ష్మి, కత్తె ఆదిలక్ష్మి, బాలం ఓబుళమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

జగన్ మరోసారి సీఎం కావాలని పాదయాత్ర


కదిరిలో శ్రీవారిని మొక్కుతున్న శ్రీనివాసరెడ్డి

కదిరి టౌన్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావాలని వైఎస్ అభిమాన సంఘం గౌరవాధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి శుక్రవారం ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుంచి నల్లచెరువు మండలం పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఆలయం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో సీఎంగా జగనన్న మరోసారి కావాలని, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్ భారీ మెజార్టీతో గెలవాలని పాదయాత్ర చేపట్టానన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరొమారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలన్నారు. పాలపాటి దిన్నె ఆంజనేయ స్వామికి 108 కొబ్బరికాయలు సమర్పించారు.

జగనన్న పాలన దేశానికే ఆదర్శం


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

కదిరి టౌన్: జగనన్న పాలనా దేశానికే ఆదర్శమని మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం పట్టణంలోని 32వ వార్డులోని కాలేజ్ సర్కిల్ నుంచి మోహిహార్ నగర్, రామకృష్ణ ధ్యానమందిర్, రాజేంద్రప్రసాద్ వీధిలో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు జిలాన్, సివిల్ సప్లయీస్ డైరెక్టర్ జగన్‌యాదవ్, వైఎస్సార్‌సీపీ నాయకులు బండారు మురళి, ఓంప్రకాష్, సలీం, పూలమండి రవి, భాస్కర్‌రెడ్డి, నాగేంద్ర, ఇనాయతుల్లా, గంగాధర్, ఈశ్వర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆగని 'పల్లె' గిమ్మిక్కులు

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం బుచ్చయ్యగారిపల్లిలో శుక్రవారం టీడీపీలో చేరింది రెండు కుటుంబాలైతే మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి ఏకంగా 250 కుటుంబాలు ఆ పార్టీలో చేరినట్లు ప్రకటించారని వైఎస్సార్‌సీపీ నాయకులు విమర్శించారు. గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఆవుటాల భాస్కర్‌రెడ్డి,రామసుబ్బారెడ్డి సోదరులు వారితో పాటు మరో ఏడుగురు టీడీపీలో చేరారని, వారు కూడా తాము సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి ఏ మాత్రం వ్యతిరేకం కాదని స్థానిక పరిస్థితుల వల్లనే పార్టీని వీడామని ప్రకటించారన్నారు. నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు వైఎస్సార్‌సీపీలో చేరటంతో పాటు మద్దతుగా నిలుస్తుండటంతో పల్లెకు దిక్కు తోచక పచ్చ మీడియాను అడ్డం పెట్టుకొని వందల మంది తమ పార్టీలో చేరుతున్నట్లు ప్రచారం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా పల్లె పద్ధతులు మార్చుకొని యదార్థాలు ప్రజలకు చెప్పాలని హితవు పలికారు.

దోమకాటుపై జాగ్రత్తలు పాటించాలి

తాడిమర్రి: దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సీహెచ్‌ఓ హేమలత గ్రామస్తులకు సూచించారు. స్థానిక ఓసీ, బీసీ, ఎస్సీ కాలనీల్లోని శుక్రవారం ఆమె వైద్య సిబ్బందితో కలసి డ్రై డే నిర్వహించారు. ఆమె వైద్య సిబ్బందితో కలసి పలువురి ఇళ్లలో చాలా రోజుల పాటు నిల్వ ఉన్న నీటితొట్టెల్లో నీటిని పారబోయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమకాటుతో డెంగీ, చికున్ గున్యా, మలేరియా తదితర తీవ్ర జ్వరాలు వ్యాపిస్తాయన్నారు. దోమకాటుకు గురి కాకుండా దోమ తెరలు వాడాలని సూచించారు.

నిరుపేదల భవిష్యత్తుకు బంగారు బాటలు


మల్లయ్యగారిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఎస్ మక్బూల్ అహ్మద్ తదితరులు


బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో పార్టీలో చేరిన ముస్లింలు

- కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ మక్బూల్ అహ్మద్

కదిరి అర్బన్: నిరుపేదల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న జగనన్నకు మరోసారి అండగా నిలుద్దామని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ మక్బూల్ అహ్మద్ బీఎస్ మక్బూల్ అహ్మద్ ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం కే. బ్రాహ్మణపల్లి పంచాయితీలోని మల్లయ్యగారిపల్లి, మల్లయ్యగారిపల్లి తండా, కొత్తపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల భవిష్యత్తుకు నవరత్నాల పథకాలతో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి బంగారు బాటలు వేస్తున్నారన్నారు. నవరత్నాలకంటే మెరుగైన మేనిఫెస్టోను త్వరలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి విడుదల చేస్తారని చెప్పారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసి చరిత్రలో నిలిచిపోయే పాలన అందించారన్నారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఆచరణ సాధ్యం కాని హామీలతో దుష్టచతుష్టయం మీ ముందుకు వస్తారని వారి మాటలను నమ్మొద్దన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ లింగాల లోకేశ్వరెడ్డి, టీఎం మైనోద్దీన్, జేసీఎస్ మండల కన్వీనర్ లింగాల మధుసూదన్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, మండల కన్వీనర్ ప్రకాష్, టెంపుల్ మాజీ చైర్మన్ గోపాలకృష్ణ, స్థానిక నాయకులు ఇర్షాద్, సింగిల్ విండో అధ్యక్షుడు ప్రసాద్, ఎస్టీ సెల్ నాయకులు క్రిష్టానాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్‌నాయక్, కోఆప్షన్ అల్లాబకష్ పాల్గొన్నారు.

ఎన్పీకుంట: ఉలింజలవాండ్లపల్లిలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ కార్యకర్త చిన్నరెడ్డప్ప నూతన గృహప్రవేశానికి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్.మక్బూల్‌అహ్మద్ హాజరయ్యారు. చిన్నరెడ్డప్ప కుటుంబ సభ్యులకు మక్బూల్‌అహ్మద్ శుభాకాంక్షలు తెలిపారు.

20 ముస్లిం కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

తనకల్లు: ఉస్తినిపల్లిలో టీడీపీకి చెందిన 20 ముస్లిం కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. శుక్రవారం కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో వారు వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి మక్బూల్ అహ్మద్ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. జగనన్న ముఖ్యమంత్రి అయితేనే ముస్లింలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతారని, వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి తాము కృషి చేయనున్నట్లు పార్టీలో చేరిన హుస్సేన్ పీరా, ఖాదర్‌బాషా, నజీర్,రమేష్‌బాబు, హుస్సేన్‌బాషా, షాజహాన్, ముస్తఫా, మహమ్మద్ రఫీ, లతీష్, బాషా తదితరులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బషీర్ బేగ్, సలీం, బాబ్‌జాన్, అహమ్మద్, భానుప్రకాష్, అశోక్, రమణ, ఇర్షాద్, రబ్బానీ పాల్గొన్నారు.

నల్లచెరువు: తవళంమర్రి సర్పంచ్ అంజనమ్మ, కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీకి చెందిన పలువురు శుక్రవారం వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్‌ను ఆయన కార్యలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మక్బూల్ మాట్లాడుతూ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి మెజారిటీ వచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సింగిల్ విండో అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, శ్రీకంఠరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్: పట్టణంలోని 23 వార్డు అల్లా మసీద్ మసీదులో శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ ముస్లింలతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, వైఎస్సార్‌సీపీ నాయకులు పరికి సాధిక్‌బాషా, సాదత్ అలీఖాన్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయొద్దు

ఎన్పీకుంట: సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారాలు, వ్యక్తిగత దూషణలు చేయొద్దని, అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ కె.శ్రీధర్ హెచ్చరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సోషల్‌మీడియాలో పోస్టులు, వీడియోలను, ఫొటోలను షేర్ చేసే ముందు అవి నిజమో కాదో నిర్ధారించుకోవాలన్నారు. వివాదాస్పద పోస్టులకు దూరంగా ఉండాలన్నారు. సోషల్‌మీడియాను తమ శాఖ రోజూ పరిశీలిస్తుందని, తప్పుడు పోస్టు చేసిన వ్యక్తి, సంబంధిత గ్రూప్ అడ్మిన్‌పై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గాండ్లపెంట: సోషల్ మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేయరాదని ఎస్ఐ కృష్ణవేణి సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రజల్లో ఆందోళన కలిగించేలా సోషల్‌మీడియాలో అసత్యాలు ప్రచారం చేసే వారిపై, షేర్ చేసే వారిపై పోలీసుశాఖ నిఘా ఉంటుందని తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం


విరాళాన్ని అందిస్తున్న ఎంజీ రెడ్డి టీం సభ్యుడు సమరసింహారెడ్డి

తనకల్లు: ఈతోడులో నిర్మిస్తున్న సీతారామాలయానికి ప్రముఖ పారిశ్రామికవేత్త, వైఎస్సార్ సీపీ నేత ఎంజీ రెడ్డి రూ. 1,00,116 విరాళాన్ని అందించారు. ఆ మొత్తాన్ని ఎంజీ రెడ్డి టీం సభ్యుడు సమరసింహారెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేయించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఎంజీ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు సానే జనార్దన్ రెడ్డి, రామమోహన్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, చంద్రమోహన్, సునీల్‌కుమార్‌రెడ్డి, రామాంజినేయులు, రెడ్డెప్ప రెడ్డి, నరసింహులు, నర్సీరెడ్డి, రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, హరి, జగదీష్, పూజారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నీటి సంరక్షణకు ప్రాధాన్యత

పుట్టపర్తి అర్బన్: నీటి సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ పరీక్షల కంట్రోలర్ డాక్టర్ రాజన్న పేర్కొన్నారు. శుక్రవారం గోరంట్ల సమీపంలోని భారతీయ ఇంజినీరింగ్ అండ్ సైన్స్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీలో అంతర్జాతీయ నీటి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ డైరెక్టర్ డాక్టర్ రాజగోపాల్, అగ్రికల్చర్ డీన్ డాక్టర్ చిదానంద, ప్లేస్‌మెంట్ అధికారి ఏవీఎన్ శర్మ, స్కాలర్ నాగార్జునరెడ్డి తదితరులు నీటి ప్రాముఖ్యతపై వివరించారు. కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. పలువురు విద్యార్థులు ప్రసంగించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ధర్మవరం అర్బన్: నీటిని సంరక్షించి భూమిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని కాకతీయ విద్యానికేతన్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ నిర్మలా జయచంద్రారెడ్డి, డైరెక్టర్ శెట్టిపి పద్మ పేర్కొన్నారు. పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ నీటి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నీటి కొరత, నీటి సంరక్షణపై ప్లకార్డులు ప్రదర్శించారు. పాఠశాల డైరెక్టర్ శెట్టిపి సూర్య ప్రకాష్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

నేటి నుంచి కాటికోటేశ్వరుడి బ్రహ్మోత్సవాలు

బత్తలపల్లి: సంజీవపురం సమీపంలో వెలసిన కాటి కోటేశ్వరుని ఆలయంలో శనివారం ఐదు రోజుల పాటు బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త సుధాకర్‌రెడ్డి తెలిపారు. తొలిరోజు రెడ్డివారి బోనాలు నిర్వహిస్తామన్నారు. బ్రాహ్మణ సంప్రోక్షణ, శిలావరఫోటు ఉపశమన పూజ, ధ్వజారోహణం, ఊరేగింపులు ఉంటాయన్నారు. ఆదివారం కాటమయ్యస్వామి ఉత్సవప్రభకు అశ్వ, గజ, నంది వాహనాలను పూన్చుట, సాయంత్రం 4 గంటలకు నిమ్మచెట్ల బావి మోటున గంగపూజ, రాత్రి 10 గంటలకు ముష్టూరు నుంచి స్వామి కొండకు బయలుదేరి వెళ్తారని తెలిపారు. 25వ తేదీ రాత్రి 10 గంటలకు తేరువీధుల్లో స్వామి ఊరేగింపు, 11.30 గంటలకు లంకాదహనం నిర్వహిస్తామని తెలిపారు. 26న పన్నేరపు బండ్ల ప్రదక్షిణ, పగలు తేరు, సాయంత్రం స్వామి ముష్టూరు గ్రామానికి చేరుకుంటుందన్నారు. 27న ముష్టూరు జీవగడ్డలో స్వామికి మారు పూజలతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. భక్తాదులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఎన్నికల నిర్వహణలో కీలకపాత్ర పోషించాలి

ధర్మవరం అర్బన్: ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించాలని ఆర్డీఓ వెంకట శివరామిరెడ్డి, డీఎస్పీ శ్రీనివాసులు మహిళా పోలీసులకు సూచించారు. స్థానిక గాంధీనగర్ మారుతి రాఘవేంద్ర స్వామి కల్యాణ మండపంలో శుక్రవారం ఎన్నికల నిర్వహణపై ధర్మవరం సబ్‌డివిజన్‌లోని సచివాలయాల మహిళా పోలీసులకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ, డీఎస్పీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రతీ ఉద్యోగి నిబద్ధతతో పని చేయాలన్నారు. వన్‌టౌన్, టూటౌన్ సీఐలు సుబ్రహ్మణ్యం, అశోక్‌కుమార్, డివిజన్‌లోని ఎస్ఐలు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత


స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న పోలీసులు

చెన్నేకొత్తపల్లి: కర్ణాటక నుంచి మద్యాన్ని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు రెండు బైక్‌లను సెబ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చెన్నేకొత్తపల్లిలోని సెబ్ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం సీఐ లలితాదేవి, ఎస్ఐ శివప్రసాద్ వివరాలు వెల్లడించారు. రామగిరి మండలం అక్కంపల్లి క్రాస్ వద్ద గురువారం రాత్రి తనిఖీలు చేపట్టారు. రామగిరి మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన రామశివారెడ్డి అనే వ్యక్తి ద్విచక్ర వాహనంలో కర్ణాటక రాష్ట్రం తిరుమణి నుంచి మద్యాం తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. అలాగే అచ్చంపల్లి గ్రామం వద్ద తనిఖీలు చేస్తుండగా ఇదే మండలం సుద్దకుంటపల్లి తండాకు చెందిన వడిత్యా భాస్కర్ నాయక్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంలో మద్యం తరలిస్తుండగా పట్టుకున్నారు. వీరి నుంచి 417 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

దర్గా అభివృద్ధి పనులకు భూమిపూజ

తలుపుల: స్థానిక కుమ్మరపేటలోని బాబా షర్ఫొద్దీన్ దర్గాలో అభివృద్ధి పనులకు దర్గా కమిటీ సభ్యులు శుక్రవారంభూమిపూజ చేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ దర్గాలో ఉరుసు అనంతరం దాతల సహకారంతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు అహ్మద్‌మియా, రఫినాయక్, ఫయాజ్ అహమ్మద్, అజుంతుల్లా, అశోక్ శెట్టి, డిష్‌బాషా పాల్గొన్నారు.

గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు

చెన్నేకొత్తపల్లి: గ్రామాల్లో గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ధర్మవరం డీఎస్పీ శ్రీనివాసులు ప్రజలను హెచ్చరించారు. న్యామద్దెల గ్రామంలో శుక్రవారం డీఎస్పీతో పాటు ట్రైనీ డీఎస్పీ పృథ్వీతేజ, రామగిరి సీఐ వీరాంజనేయులు, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి ఎస్ఐల ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ పోలీసులతో కవాతు నిర్వహించారు. అనుమానితుల ఇళ్లు, పరిసర ప్రాంతాల్లో సోదాలు చేశారు. అనంతరం బస్టాండు వద్ద గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. మల్లికార్జునరెడ్డి, వెంకటేశ్వర్లు, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం విక్రేత అరెస్ట్

తలుపుల : మండలకేంద్రంలో బత్రేపల్లికి చెందిన నారాయణప్ప మద్యం విక్రయిస్తుండగా పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. నిందితుడి నుంచి 30 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ దిలీప్ కుమార్ తెలిపారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

ఓడీచెరువు: ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని ఎస్ఐ వంశీకృష్ణ కోరారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్నికల నిబంధనలు వివరించి అందరూ సహకరించాలని ఎస్ఐ కోరారు.

సజావుగా 'టెన్త్' పరీక్ష

నల్లమాడ: మండల కేంద్రంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సజావుగా జరిగాయి. శుక్రవారం గణితం పరీక్షకు జెడ్పీ హైస్కూల్‌లో 329 మందికిగాను 310 మంది, ఆశ్రమ పాఠశాల కేంద్రంలో 166 మందికి గాను 157 మంది పరీక్షకు హాజరైనట్లు ఆయా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు సతీష్, బాలాజీ, డిపార్టమెంట్ అధికారులు ఖాదర్‌బాషా, వెంకటరెడ్డి తెలిపారు. సిట్టింగ్ స్క్వాడ్‌లు సుబ్బిరెడ్డి, రమణ పరీక్షలను పర్యవేక్షించారు.

మృతుడి కుటుంబ సభ్యులకు సంతాపం

ఎన్పీకుంట: వంకమద్ది గ్రామానికి చెందిన ఎస్.పవన్ (18) మూడు రోజుల క్రితం రైలు ఢీకొన్న ఘటనలో మృతి చెందాడు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్ శుక్రవారం గ్రామానికి చేరుకుని పవన్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి, మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, వైస్‌ఎంపీపీ కేశవరెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, ఉప సర్పంచులు భాస్కర్‌రెడ్డి, సామిరెడ్డి, నాయకులు తిరుమలనాయుడు, శేఖర్‌నాయుడు, రామాంజులునాయుడు, సత్యనారాయణరాజ్, రామచంద్ర, కిష్టా, రెడ్డప్ప, శ్రీహరినాయుడు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

కొత్తచెరువు: నాగిరెడ్డిపల్లికి చెందిన కొండన్న కుమారుడు లోకేష్ శుక్రవారం అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి గ్రామానికి చేరుకుని లోకేష్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

నేడు రాచినేపల్లిలో ఎన్నికల ప్రచారం

తనకల్లు: రాచినేపల్లి పంచాయతీలో శనివారం వైఎస్సార్ సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీత మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు మండ్లిపల్లి మిట్ట దగ్గర నుంచి బైక్‌ర్యాలీతో ప్రచారానికి బయలుదేరనున్నట్లు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

సంక్షిప్త సమాచారం

ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ

ఓడీచెరువు: సున్నంపల్లిలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శుక్రవారం సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. అనంతరం సీతారాముల కల్యాణం జరిపించారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తనయుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి స్వాములను దర్శించుకుని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు వెంకట రంగారెడ్డి, బూత్ లెవెల్ మేనేజర్ గోవర్ధన రెడ్డి, వైఎస్సార్ సీపీ యూత్ కన్వీనర్ హరినాథరెడ్డి, పురుషోత్తమరెడ్డి, కుర్లి రంగారెడ్డి పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

తలుపుల : తూపల్లి, నూతనకాల్వ, ఓబులరెడ్డిపల్లి, దండువారిపల్లిలో శుక్రవారం ఐఎఫ్‌సీఓ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం 250 మంది డ్వాక్రా మహిళలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. పేద మహిళలకు చేయూతనివ్వాలనే ఉద్దేశంతో కార్యక్రమం చేపట్టినట్లు సంస్థ జిల్లా అధికారి మహమ్మద్ రఫి, ఎంఈఓ సరళ తెలిపారు.

సాంకేతిక పద్ధతులపై శిక్షణ

కదిరి అర్బన్: స్థానిక ఆచార్య రంగా ఎన్జీ రంగా వ్యవసాయ పరిశోధనా స్థానంలో వేరుశనగలో అధిక దిగుబడులు- సాంకేతిక పద్ధతులపై ప్రధాన శాస్త్రవేత్త డా. సంపత్‌కుమార్ శుక్రవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఖరీఫ్‌లో వేరుశనగ అధిక దిగుబడులు సాధించేందుకు వినియోగించాల్సిన సాంకేతిక పద్ధతులను తెలియజేశారు. కార్యక్రమంలో డివిజన్‌పరిధిలోని 10 మండలాల ఏఓలు, ఏఈఓలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ విక్రయాలపై దాడులు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని పలు దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లు, గ్లాసుల విక్రయంపై శుక్రవారం మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించారు. దాడుల్లో 170 కేజీల ప్లాస్టిక్ వస్తువులను సీజ్ చేసి రూ.26 వేలు జరిమానా విధించినట్లు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్యామ్‌సన్, కేశవ, శానిటరీ కార్యదర్శులు తెలిపారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు


కనగానపల్లి: సార్వత్రిక ఎన్నికల సందర్భంలో గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కల్గించేలా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రైనీ డీఎస్పీ పృథ్వీ, రామగిరి సీఐ శివాంజనేయులు హెచ్చరించారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంటరీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శుక్రవారం తూంచర్ల, తగరకుంట గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు.

రోగులకు భోజన ప్యాకెట్ల పంపిణీ

ధర్మవరం అర్బన్ : పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం 380 మంది రోగులు, వారి సహాయకులకు సత్యసాయి సేవా సమితి సభ్యులు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది చేతులమీదుగా భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. ప్రతి వారం రోగులు, వారి బంధువులకు దాతల సహకారంతో భోజన వసతి కల్పిస్తున్నామని తెలిపారు.

పరిటాల ఇలాకాలో టీడీపీకి షాక్

రామగిరి: మాజీ మంత్రి పరిటాల సునీత సొంత మండలం రామగిరిలో టీడీపీకి షాక్ తగిలింది. శుక్రవారం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో మండలంలోని శేషంపల్లి గ్రామస్తులు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో టీడీపీకి చెందిన ఉప్పర ఆంజనేయులు, కంసల శివ వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కండువాలు వేసి సాదరంగా వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా టీడీపీ బలోపేతానికి తాము ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ తమకు తగిన గుర్తింపు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారి సామాజిక వర్గానికే పెద్దపీట వేయడంతో విసుగు చెందామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు నచ్చి వైఎస్సార్‌సీపీలోకి వచ్చామన్నారు. అనంతరం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ..


ఎమ్మెల్యే తోపుదుర్తి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన శేషంపల్లి గ్రామస్తులు

అబద్ధపు హామీలు ఇస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికి మరోసారి సిద్ధపడిన ప్రతిపక్షాల కూటమిని ఎవరూ నమ్మవద్దన్నారు. రాబోయే ఎన్నికల్లో రాప్తాడు నియోజకవర్గంలో గతంలో సాధించిన దానికంటే అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నాగార్జున, సర్పంచ్ నరేంద్ర, మజ్జిగ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, వదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ధర్మవరం డివిజన్
9912220727, 9912220726, 9010593486